

# అసమర్థుడి ఆశ

"పేరు చూడబోతే భాస్కరం! కాని, మనిషి మొహంలో, మాటల్లో, ఆఖరికి నిట్టూర్పుల్లో, ఎక్కడ చూసినా చీకట్లే" అంటున్నాడు డాక్టర్ రాజారావు బట్టలు విప్పుకుంటూ.

గడియారం తొమ్మిది కొడుతున్నది. విశాలాక్షి అనుభవంకల గృహిణి అని చెప్పడానికి పూర్వపు రచయితలు వాడుకునే 'ఫలానా ఇంతమంది పిల్లల్ని కన్న' అన్న విశేషణం కుటుంబ నియంత్రణ రోజుల్లో అందకుండా పోయింది మనకు. పోతే, ఆమె కాపరానికి వచ్చి వాలుగేళ్లయింది. భర్త అభిరుచులపట్ల ఆసక్తి, అతని మనసు కనిపెట్టగల శక్తి ఉన్న వివేకవతికి ఆ కాలం చాలా ఎక్కువ.

ఎవరిని గురించో అలా తలా తోకా లేకుండా భర్త చెబుతూంటే—లేక అనుకుంటూ ఉంటే—దాని అర్థం భర్త ఉద్రిక్తుడయి ఉన్నాడన్న మాట, ఏదో వింతకేసు చూసివచ్చి. ఆ కేసు విశేషాలు పూర్తిగా, సూటిగా తెలుసుకోవాలనే కుతూహలంతో అతను చెప్పేలోపున ప్రశ్నలు వేస్తే అతనికి చికాకు కలుగుతుంది.

భాస్కరం చరిత్రపట్ల పెద్దగా కుతూహలం విశాలాక్షి కనబరచక పోయేటప్పటికి, కొంచెం తగ్గి, బాత్‌రూంలోకి పోయాడు రాజారావు.

తను కథ ఎత్తుకున్న పద్ధతి బాగులేదని గ్రహించేడతను—మందుల కంపెనీల కరపత్రాల బదులు కథలు చదివే అలవాటున్నవాడు గనక. తను ఒక రోగి నిరాశలో మునిగి ఉన్నట్టు సూచించే మాటలతో కథను మొదలెట్టాడు—వేలుమీద గోరు మొలిచిందన్నట్టు.

విశాలాక్షి టేబుల్‌మీద భోజనం ఉంచింది. జాజిపూల చెండులా ఉన్న అన్నంవైపు చూడక బంగాళాదుంపల చిప్స్ తినెయ్యసాగాడు రాజారావు.

"భాస్కరంట అతని పేరు! భాస్వరం అని పెట్టుకోవలసింది. అందరికీ ప్రాణాధారమైన

దాంట్లో అతను భస్మమై పోతున్నాడు."

"నేరక పెట్టుకున్నాడుగాని వాళ్ల నాన్న గారు—ఇహ అతనిపేరు వదిలేసి అన్నం కలుపు గుంటారా?" అంది చేత నేతిగిన్నెతో నవ్వుతూ విశాలాక్షి.

"నెయ్యి లావుగా వెయ్యిమీ!" తను ఆమె విజయనగరం మాటలను అనుకరించినప్పుడల్లా విశాలాక్షి చిత్రంగా మూతి విరుస్తుంది. ఆ మూతి విరుపు సొగసు చూడ్డానికే ఆమెను మాటిమాటికీ వేళాకోళం ఆడుతూంటాడు.

కాని ఇటీవల ఎదురుదెబ్బ కొట్టడం నేర్చుకుంటున్నది. "తద్దినం భోయినానికివెళ్లలేక పోయేరు? ఇందిరమ్మ గారింట్లో బ్రాహ్మడు దొరక్క అవస్థపడ్డారు కూడా ఇవాళ. ఇంతకీ అందరికీ ప్రాణాధారమైన దేవిట్లో సెల విచ్చేరు గాదు."

"ప్రే—ఏ—మ—" అన్నాడు డాక్టరు, విశాలాక్షి ఓరచూపు అందానికి ముగ్ధుడవుతూ.

"ఇంకేం? అది మనక్కావలసినంత ఉంది గనక నాల్రోజులు వంట మానినా?"

"హతోస్మి!" అని గబగబ ముక్కలద్దుకుని అన్నం తినెయ్యడం మొదలెట్టాడు రాజారావు.

తాను ప్రేమ, త్యాగం వంటి గొప్ప సంగతులు మాట్లాడుతున్నప్పుడు తేలిగ్గా నవ్వుతూ ఇలా తనను అటలు పట్టించడం విశాలాక్షి కలవాటు. కడినొక్కి నోట్లో పెట్టుకోడం మానేశాడు.

"అన్నం చల్లారిపోతుంది." హెచ్చరించింది విశాలాక్షి.

అదేం వినలేదు రాజారావు. "ప్రేమ అనే మాట ఈ రోజుల్లో చవకయిపోయిందని ఒప్పుకుంటాను, విశాలా. పత్రికలూ, సినిమాలూ ప్రేమకోటి జపిస్తున్నాయి. ప్రేమించని కుర్రాడు లేడు. కొందరు తేలిగ్గా ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. కాని భాస్కరం ప్రేమ వీటితో పోల్చడానికి వీలులేనిది. ఒహాలా చూస్తే, భగ్నహృదయుడైన అతనికి జీవితం నరకంకాగా, భరించగల శక్తి నిచ్చింది ప్రేమ. ఇంకోలా చూస్తే చావడానికయినా ఓపిక లేనంతగా అతన్ని క్రుంగదీసింది ఆ ప్రేమ."

"ఊఁ!" అని ఊపిరి బిగపట్టి వింటున్నది విశాలాక్షి. అయితే కేవలం ఎవరినో రోగినిచూసి రాలేదన్నమాట భర్త!

"పశ్చాత్తాపంకంటె పాపం వేరేలేదుట!

"ప్రేమించడం అంటే ద్వేషించడమేనుట!

"మృత్యువుని మించిన మందు లేదుట!

"భగవంతుడనే భావం ఉన్నంతకాలం మద్య నిషేధం అవివేకంట!

"చూడు, చూడు!"

"ఆఁ" అంది గుండ్రని కళ్లతో విశాలాక్షి.

"ఉండు. అన్నం నీరుగారిపోతుంది" అంటూ మళ్లీ గబగబ భోజనం చెయ్యసాగాడు రాజారావు.

యాంత్రికంగా వడ్డించింది విశాలాక్షి.

ప్రేమించగలరు. ప్రేమ పొందగలరు. కాని ప్రేమ నిలుపుకొనలేరు. ఇందుకు ఆత్మవిశ్వాసం ఒక్కటే చాలదు. ప్రేమించినవారిపట్ల ఎలాంటి సందర్భంలో అయినా పరిపూర్ణమైన నమ్మకం ఉండాలి. అది ఎక్కడ సంభవమైతే అక్కడ స్వర్గమే రూపొందుతుంది.

రాజారావు చెయ్యి కడుక్కుని లేచి విశాలాక్షి చీరకొంగున తుడుచుకుంటూ "అతని భావాలు ఏ పుస్తకాల్లోనివో అయితే బాగుండును. కావు. పాము కరిచినవాడి మూలుగులూ, మరుగులూ ఇంకా ఏ పుస్తకాల్లోంచయినా ఎరువు తెచ్చుకున్నాడను" అన్నాడు.

మరోప్పుడైతే "కొత్తచీర్ని ఇలాగేనా తుడిచేడం?", "మరీ పెంకితనం లావయిపోతూంది" వంటి రాజారావుకు ముద్దుగా ఉండేమాటలేవో విశాలాక్షి మరిపండులాటి నోటినుంచి వెలువడేవి, కాని, ఇవాళ ఆమె పరధ్యానంగా ఉంది.

గదిలోకి వచ్చి రేడియో పెట్టాడు రాజారావు. మన్నాడే పాడుతున్నాడు: 'చూపీహై ఖహా....' అని.

"ఎక్కడ దాగొన్నావుట! ఎంత అవేదన!"

అప్పుడే గదిలోకి వస్తున్న విశాలాక్షి ఈ మాటలు విని కిలకిల నవ్వింది.

పాటలోని చిరుగంటల మోత ఏమో అనే భ్రమలో ఉండి పోనుగాని రాజారావు, మరుటి మీద జుట్టును సర్దే అమృతస్వరూపను దేనిగా భ్రమించగలడు? కళ్లు విప్పాడు.

"దసరాకి పంపమని రాశారు మీ నాన్నగారు. వెళ్లకూడదుటోయి?"

"ఏం విరహగీతాలేవేనా రాసుకోవాలనుందా?" చిరుటి స్మృతులతో మురిసిపోతూ అంది విశాలాక్షి.

నవ్వాడు రాజారావు. "నిజమే. నేను విరహాన్ని ప్రేమిస్తాను. కాని ఆ భాస్కరం చూడు. విరహాన్ని భరించలేక మృత్యువుని ఆహ్వానిస్తున్నాడు."

"అతనికి పెళ్లయిందా?" అని అడిగేసి చప్పున నాలిక కరుచుకుంది. ఎందుకు ఆ ముక్కూ మొహం ఎరగని వ్యక్తి కథపట్ల తనకాసక్తి? కుతూహలం సహజమేమో! లేక భాస్కరం తనకు అపరిచితుడని నమ్మించుకోజూస్తున్నదా?

పెళ్లి కాకముందు ఒక, భాస్కరరావు తన జీవితంలో.....

"అతను ఫారెస్టు గార్డు. వినబడుతోందోయి?"

"ఇంకా మీ అంత చెవుడు రాలేదులెండి. పెళ్లయిందా అంటే ఫారెస్టు గార్డు అంటా రేమిటి?"

## రుద్రాభట్ల నరసింగరావు

రాజారావు తల ఊపాడించాడు. "ఛఛ. అతనికి పెళ్లవలేదనే నిశ్చయానికి ఎంత తార్కికంగా వస్తున్నాను! గ్రహించవు. నీతో వచ్చిన చిక్కే అది. అతను ఫారెస్టు గార్డు. అడవిలో పిట్టల్నీ, కట్టెల్నీ, చింతపండులాటి నాటినీ కొట్టేయడుట. దేవుడంటారు అక్కడి ప్రజలతన్ని. కాబట్టి పెళ్లి కాలేదనే అనుకోవాలి. ఇక అతని ఇల్లు చిన్న పాక. గదిలో ఓ టేబుల్ నిండా చిందరవందరగా పుస్తకాలూ, టేగ్‌లకి గుచ్చి సగం సగం రాసిన కాగితాలూ, స్కెచ్ బుక్కులూ, బీరువామీద తీగెలుతెగిన బుల్‌బులూ ఉన్నాయి. ఇవీ అతని ఆస్తి. అతని దీపం ఓ తల్లి. అంతే."

"....గుండెకేమాత్రం హానిచెయ్యదు...."

"చేస్తుందని ఎవడనుకున్నాడు! ఈ మాత్రం తాకశక్తి ఉంటే, క్లియోపాత్రా ఊర్వశ్యాదులగతేంకాను!"

రాజారావు వెనక కుర్చీలో కూర్చుని వార్తపత్రికలో మొహం దాచుకుంది విశాలాక్షి.

డాక్టరు తన కథను జాగర్తగా నడిపించవలసిన అవసరం కనిపెట్టాడు. "పెళ్లి కావలసిన చెల్లెళ్లు లేరు. చదువుకుంటున్న తమ్ముళ్లు లేరు. అలాటప్పుడు అతను సుఖపడవలసిందే గదా? మరి ఈ బుద్ధేమిటి? ఎందుకు చెప్పు, విశాలా, అతని కింత మృత్యు వాంఛ?"

ఇహ రాజారావు ధోరణి భరించలేక పోయింది విశాలాక్షి. "అతనెవరో మా మేనత్త కొడుకో, మేనమామ కొడుకో అయినట్టు నన్ను ప్రశ్నలతో కాల్చుకుతింటారేమండీ? ఆ చెప్పేదేదో మాటిగా చెప్తే చెప్పండి. లేకపోతే మానీండి" అంది.

అంతేగాని లోయలోవేసిన కేక ప్రతిధ్వనించినట్టు తన మాటలు విని తనకే భయంవేసింది.

"సరే." మానెయ్యడం అభినయించాడు రాజారావు.

"అతనింటి పేరు కనుక్కున్నారా?" అంది విశాలాక్షి చిరునవ్వు తెచ్చిపెట్టుకుని.

"పెళ్లిళ్ల పేరయ్యని కాను."

నవ్వలేదు విశాలాక్షి. "ఊరు?"

"చాలా అందంగా ఉంటుంది. కొండలమధ్య, అడవి అంచున......"

"బాబ్బా, ఈ రచయిత చంపుతున్నాడు. మీరుకూడానా? ఇంతకీ అతని స్వస్థలం అదేనా?"

"ఆ రచయిత వర్ణన మొదలెట్టేడా సరుకు లేక? మనమే కలంపడితేనా! రోజూ ఎన్ని వింత మనస్తత్వాల్నీ, జీవితాల్నీ పరిశీలిస్తున్నాం!—స్వగ్రామం కదూ అడిగేవు? తెలీదు."

"రోగనిదానం అయినా చేశారా పోనీ?"

"ఎంతమాటన్నావు! రోగికి నెలల తరబడి వస్తూన్న దగ్గూ జ్వరం" అన్నాడు రాజారావు, ఇందాక తగ్గిన భార్య ఉత్సాహం భాస్కరం ఇంటి పేరూ స్వస్థలం తెలియకపోడంతో పెరగడం గమనిస్తూ.

పత్రిక మూసేసి ట్యూబులైటు ఆర్పేసింది విశాలాక్షి. రేడియో పెట్టెలాగ ఉన్న ఓ టేబుల్ లైటును వెలిగించింది. చల్లని లేత నీలిరంగు కాంతిలో తడిపి రాజారావును స్వప్నలోకానికి పిలుస్తున్న సుందరిలా నడిచి మంచంపై వాలిపోయింది.

రాజారావు ఆవులించి మంచినీళ్లందుకున్నాడు. గడియారం గంటలు కొట్టడం మొదలు పెట్టింది.

• • •

మరునాడు రాత్రి రాజారావు ఇంటికి వచ్చేటప్పటికి రేడియో పెట్టుకుంటున్నది విశాలాక్షి.

"అతను మీ ఊరివాడేనోయి. విజయనగరంట—" అంటున్నాడు డాక్టరు బూట్లయినా విప్పకుండా.

ఇంటిపేరు విశాలాక్షి సరిగా విందో లేదో రేడియోమీద తలవాల్చేసింది దబీమని. రెండు మూడు స్టేషన్ల గందరగోళం పెద్ద శబ్దంతో ఉరుకుతున్నది విశాలాక్షి హృదయంలాగే ఉన్న రేడియోలోనుంచి.

"అదేమిటి?" అంటూ స్టెతస్కోపు తగిలించుకున్నాడు, కంగారుగా రాజారావు.

"అబ్బే. ఏం లేదు" అంటూ లేచింది విశాలాక్షి.

అదేం వినిపించుకోడు రాజారావు. స్టెతస్కోపు ఆమె కంఠంకిందా వీపుమీదా, పెట్టి చూసేస్తున్నాడు. అంత బాధలోనూ నవ్వు వచ్చింది విశాలాక్షికి. స్టెతస్కోపు తీసి అరచేతిలో కొట్టుకుంటూ, ఆలోచనలో పడిపోయాడు రాజారావు.

"చాలా బలహీనంగా ఉన్నావు, విశాలా!"

"దుక్కలా ఉన్నాను" అని ఫక్కున నవ్వింది విశాలాక్షి.

ఆ నవ్వులో మునుపటి కాంతి కనబడలేదు రాజారావుకు.

• • •

భాస్కరం జబ్బు నయమయినట్టే. కాని రోజూ డాక్టరు వెళ్లి అతన్ని చూడ్డం మానలేదు. భాస్కరాన్ని కలుసుకోవడం రాజారావుకు కాఫీ తాగడంలాటి, పేపరు చూడడంలాటి అలవాటయిపోయింది.

తరుచు భార్యదగ్గర అతని కబుర్లేవో చెబుతూ ఉండేవాడు. ఆమె నిర్లిప్తతే అతనికి ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంది. విశాలాక్షిలో మునుపటి ఆ ఉత్సాహం ఏమైందా అని విస్తుపోతాడు రాజారావు. నిటమిన్లు మేపుతూనే ఉన్నాడు, వృథాగా. ఇంకా ఆమె ఆరోగ్యం గురించి బాగా శ్రద్ధ తీసుకునే వాడేగాని భాస్కరం డాక్టరు ఆలోచనలను పూర్తిగా ఆక్రమించుకున్నాడు. మాట్లాడినా అతని గురించే.

ఒకనాడు విశాలాక్షితో అన్నాడు: "భాస్కరం బాగా కోలుకుంటున్నాడు, విశాలా. కోలుకుంటున్న సమయంలో చచ్చిపోవాలనే కోరిక ప్రబలంగా ఉండడం ఒక వింత మనస్తత్వం."

విశాలాక్షికి వినుగువుడుతున్నది. "అసలు కోరిక చావాలని కానేకాదు. తను చచ్చిపోతే ఏం జరుగుతుందో చూడాలని! అదెలాగా సంభవం కాదు కాబట్టి చావు ఊహ అల్లుకుంటూ మీలాటివాళ్లని వాటితో కాల్చుకు తింటూ కూర్చుంటాడు!" అంది.

ఆమె భ్రూభంగపు సౌందర్యానికి ముగ్ధుడవుతూ "ఎబుడ్డింగ్ సైకాలజిస్ట్" అని నవ్వాడు రాజారావు.

"ఇంతకీ అతనికి తను చచ్చిపోతే ఏం జరుగుతుందో చూడాలనే కోరికయినా ఎందుకు కలిగిందంటావు?"

"రోగి ఉట్టి సెంటిమెంటలిస్టు కావడం వల్ల. జబ్బు నిమ్మళిస్తూ ఉంటే, అతనికి వచ్చే సానుభూతి కోటా తగ్గిపోతూ ఉంటుంది. అది భరించలేక భాస్కరం తను చచ్చిపోతే ఎవరెవరు ఎలా జాలిపడేదీ ఊహించుకుంటున్నాడు."

ఆశ్చర్యపోయాడు. "అచ్చు భాస్కరాన్ని ఎరిగున్నదానిలా చెప్పేవు సుమా!"

గతుక్కుమని వెంటనే భర్త మొహంచూసి సర్దుకుంది విశాలాక్షి. అతనికి తెలీదు తమ స్నేహం గురించి.

"—సానుభూతికోసం చచిపోతున్నవాడిలాగే మాట్లాడుతాడతను. వంద రూపాయలు తెచ్చి పోసే చెట్టంత కొడుకు పోయినప్పుడు తల్లి దుఃఖం ఎంత ఘోరంగా ఉంటుందో వర్ణించాడు. 'పాపం! నేను వెళ్లినప్పుడు కోడిని కోయించలేదనే కోపం కడుపులో పెట్టుగుని వెడుగా రిమార్కులు రాశానే. అతనేనా చనిపోత?' అని అధికారి పశ్చాత్తాప పడతాట్ట. కోమటి కొట్టువాడూ, హోటలు పెట్టుకున్న తలుపు అమ్మా తనకు రావలసింది తీరిపోయినట్టే భావించుకుంటారుట. ఋణశేషం ఉన్నట్టు తలపోస్తే అతని కడుపున పుట్టడం, పురిట్లోనే చావడం ఇలాటివి ఉంటాయని వాళ్ల భయంట. మనవాళ్లలో మూఢనమ్మకాలు ఉన్నంతకాలం బ్రతికి ఉన్నవాళ్లు బాగుపడతారంటాడు. సొంత ఏడుపు మధ్య జీవిత విమర్శ ఒకటి. ఒక్కొక్కప్పుడు అతని మాటలకు నవ్వాలో, ఏడవాలో కూడా తెలీదు, విశాలా.

"వీటన్నిటినీ మించి అతను చావుమీద పెట్టుకున్న గొప్ప ఆశ ఒకటుంది. అదే ప్రియురాలి సానుభూతి. ఆమె తనని బతికుండగా క్షమించలేదుట. తను చచ్చిపోయేక కూడా క్షమించలేదుటకానీ, 'అయ్యో పాపం' అనయినా అనకపోతుందా అని తన ఆశట. ఆమె ఎవరో చెప్పడు మళ్లీ. జీవితంలో ఎంత దెబ్బతిన్నాడో మరి......" అనుకుంటూ వెళ్లిపోయేడు డాక్టరు.

ఇహ ఏడుపును ఆపుకోనక్కర లేకపోయింది విశాలాక్షికి.

• • •

భాస్కరం ఇంటిదగ్గర స్కూటర్ నిలిపి ఓ కుర్రాడు దారి చూపుతూ ఉంటే నడుస్తున్నాడు రాజారావు.

ఇటూ అటూ ఎత్తయిన వృక్షాలు. తపస్సు చేస్తున్నట్టు ఊపరవెళ్లి ఒకటి అడుగుల చప్పుడుకి పారిపోయింది. నెమలిపిట్ట మెడతిప్పి చూసింది. నెత్తిమీద పుల్లలమోపుతో చాలీచాలని కోకతో అందంగా నడిచివస్తూంది ఓ పడుచు.

"సౌందర్యం క్రూరమైనది! ఎంచేతనో?"

అదేమిటో అడుగడుగునా తనకు భాస్కరం మాటలు జ్ఞాపకం రావడమే! అని కొంచెం విసుక్కున్నాడు డాక్టరు. ఒక వ్యక్తి ప్రభావానికి లోనవుతున్నప్పుడు జరిగేదే ఇది.



వెన్నెలరేయి-పండుగహాయి

చిత్రం—వెన్ను (నిజామాబాద్)

చిన్న గుట్టమీద పరధ్యానంగా కూర్చుని ఉన్నాడు భాస్కరం.

డాక్టరే పలకరించవలసివచ్చింది. "భాస్కరం!"

"కూర్చోండి, డాక్టరు గారూ!" అన్నాడు భాస్కరం తనకింది ఎండు సర్దిపరుస్తూ.

డాక్టరు కూర్చున్నాడు. గడ్డిలో చాలా సుఖంగా ఉంది. దిగువ మబ్బులు తమ నీడల్ని చూసుకు మురిసిపోయే అందమైన కొలను ఒకటుంది. దాని నిండా కలువలే. వాటికోసం పిల్లలు ఈతలు కొడుతున్నారు.

"రేపు వినాయక చవితి కదూ? వినాయక చవితి నా పుట్టిన రోజు. పుట్టిన రోజుని తలుచుకుంటే ఏడుపు వస్తుంది నాకు."

రాజారావు వింతగా చూశాడని చెప్పక్కర్లేదు. అతను భాస్కరంవైపు ఎప్పుడు చూసినా వింతగానే చూస్తాడు.

"రేపటితో నాకు పాతికేళ్లు నిండుతాయి.




# అమ్మమ్మమ్మమాహ్

అతని గిలగిల్లాడే నొప్పులను తొలిగించి కిలకిల్లాడించునది. వుడ్‌వార్డ్స్ 'గ్రైప్ వాటర్'! నూరేళ్ల నుంచి, శిశువులు (లక్షలాది) వాయువు, కడుపుబ్బరం, పళ్లు చేయునప్పుడు కలిగే జబ్బులనుండి వరప్రసాదంవంటి నివారణ పొందియున్నారు. 'వుడ్‌వార్డ్స్' ఒక్కటే సమకూర్చగల నివారణ. తర తరాల నుండియు తల్లులు తప్పుదారి త్రొక్కరు!

**వుడ్‌వార్డ్స్**
**'గ్రైప్ వాటర్'**

ప్రపంచమంతటా
100 ఏళ్ల నుంచి
వాడబడుచున్నది



అధికారయుత ఏజెంట్లు: హెర్బర్ట్స్ సన్స్ లిమిటెడ్., బొంబాయి, కలకత్తా మరియు లక్నో ● టి.టి. క్రిష్ణమాచారి అండ్ కొ., మద్రాస్ ● ఎమ్.బి. షహాని అండ్ కొ., (ఢిల్లీ) ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ.

*Aiyers AT. 337-TE.*


## అసమర్థుడి ఆశ

ఈ పాతికేళ్లలోనూ నేను సాధించిన దేమిటి? మన్ను. పొందినదేమిటి? ఒకే ఒక్క చేదు అనుభవం."

తుపాకిమోత మార్మ్రోగింది ఆ అడవిలో. తపతప రెక్కలు కొడుతూ పడిపోయింది పక్షి.

"అయ్యో!"

"క్షమించండి, డాక్టరు గారూ. తర్వాత నేలలో పెల్చుతున్నప్పుడు బాధ తెలీకుండా ముందే ప్రాణాలు వదిలింది."

"మీరే క్షమించాలి. ఇలాటి సమయంలో పిట్టపట్ల జాలిపడ్డం నాది తప్పే" అన్నాడు డాక్టరు.

నిండుగా నవ్వేడు భాస్కరం. ఎక్కువ కన్నీళ్లు కార్చేవాడు నవ్వితే నిండుగానే నవ్వుతాడు. "నా బాధ ప్రపంచానికి బాధ కావాలనుకునే నేను పద్యాలు రాసివుంటే కృష్ణశాస్త్రి నయివుండేవాణ్ని. రాయక దీర్ఘరోగి మనస్తత్వం అలవరుచుకున్నాను."

"లేదు. మీ హృదయంలోని బాధల్ని పంచుకోవాలనే నా తపన" అన్నాడు డాక్టరు.

ఆ మాటల్లో ఒలికిన ఆర్ద్రతకూ, స్నేహానికీ విస్తుపోయాడు భాస్కరం. తలవంచుకుని చెప్పసాగాడు. "పద్దెనిమిదోఏట ప్రేమకి అర్థపర్థం ఉండదంటారు. కాని ఆ యీడులో భగ్నప్రేమ అంటే అర్థం తర్వాత జీవితం నరకం అని.

"అందమంటే ఏమిటో నేర్పినది ఆమె. సృష్టిలోని సౌందర్యం అంతా ఆమెలో దాగుకొని ఆ కళ్లలోనుంచి, ఆ నవ్వులోనుంచి, ఆ మేని కాంతిలోనుంచి తొంగిచూసి దోబూచులాడుతూ నాకు గంగవెర్రులెత్తిస్తూ ఉండేది. భాష చాలకపోవడం అనేది ఏమిటో మొదటిసారిగా అనుభవంలోకి తెచ్చినదీ ఆమే.

"ఇవన్నీ చేసిందంటే ఆమె నన్నేదో ప్రోత్సహించిందనుకునేరు! దూరపు చుట్టం. స్నేహశీలి కావడంవల్ల కలిసి తిరగనిచ్చింది. నది ఇవ్వదూ, నా పొలం పండడానికి పుష్కలంగా నీరు? అంతమాత్రంచేత ఆ నదిని నా గదిలో కట్టి పడేసుకోవాలనుకోడం మూర్ఖత్వంకాదూ? కాదనిపించింది ఆ ఈడులో, ఆ వేడిలో. విశాలాక్షిని పెళ్లాడగలననే అత్యాశతో గాఢంగా ప్రేమించసాగేను."

ఢాం మని తుపాకి మోగింది. ఉలికిపడ్డాడు రాజారావు. "విశాలాక్షి!"

ఉత్తరాన నల్లటి మబ్బులో ఓ తెల్లపిట్ట దెబ్బ తప్పించుకుని ఎగిరిపోయింది.

"అలా రప్ప వాల్చక చూస్తున్నారేం, డాక్టరు గారూ? ఓహో! పిట్ట తప్పించుకు పోయిందనా? ఇక్కడి క్షత్రియుల సామర్థ్యం అంతేలెండి. ఏడుగురు రాకుమారులు కలిసి వెళ్లి ఏటి పందిని

కొట్టుకురాలేరు. ఒకసారి ఏమైందంటే—" అంటూ ఏదో పులివేట కథలో పడ్డాడు భాస్కరం.

భాస్కరం ప్రేమకథ విషాదాంతం. ఆ ముగింపుకు రాలేక ఇలా ఉపాఖ్యానం మొదలెట్టేడని గ్రహించిన డాక్టరుకు అతనిపట్ల సానుభూతి ఉన్నప్పటికీ ఆ పులివేట కథ వినలేకపోయాడు.

"విశాలాక్షి మిమ్మల్ని చేసుకోనందా?"

"అలా అంటే ఆమె స్త్రీయే కాదు. తమ పనులకి ఇతర్లని బాధ్యత వహించేటట్టు చెయ్యడం వాళ్లకున్న గొప్ప నేర్పు. తను తల్లిదండ్రుల చాటుదట. వాళ్ల ఇష్ట ప్రకారమే—"

"మరి ఆమె తండ్రిని కలుసుకున్నారా?"

"ఆ. విశాలాక్షికి ఓ సంబంధం కుదిరిందట. కుర్రాడు మెడిసిన్ ఫైనలియర్ చదువుతున్నాట్ట. కట్నం కోరనంతటి గొప్పవాడుట. అంతే ఆయన చెప్పింది. నాకు పిల్ల నివ్వననడం కూడా అనవసరమనిపించింది ఆయనకి."

"అప్పుడు మీరేం చేశారు?" డాక్టరు ఉత్కంఠ పట్టలేకపోతున్నాడు.

"విశాలాక్షి దగ్గరికి దూసుకుపోయాను. 'నీకు నామీద ప్రేమలేదా? రోగులతో ఏడుస్తూ సంపాదించడవు రోగంతో కుళ్లుతూ ఉండేవాణ్ణి అసహ్యించుకోకుండా ఉండగలవా?' అని ఉరిమేను—" అంటున్నాడు భాస్కరం.

"ఆ!" అని డాక్టరు పిడికిళ్లు బిగపట్టి పళ్లు కొరకసాగేడు.

"ప్రేమించడం, ప్రేమించకపోడం నాకు తెలీదంది. డబ్బుకి అమ్ముడుపోడమే తెలుసునాలో— ఎందుకవన్నీ ఇప్పుడు? అవన్నీ తిరిగి ఉచ్చరిద్దామన్నా ఆ నైచ్యమూ, కీచకశక్తీ ఈనాడు నాలో లేవు."

"నీకు నోరెలా వచ్చింది నా విశాలాక్షిని అన్ని మాటలనడానికి?" అని ఉరిమాడు డాక్టరు రాజారావు.

దగ్గర చెట్టుమీద పిట్టలయినా బెదిరి ఎగిరి పోయేయిగాని, భాస్కరం రాజారావు కోపాన్నే గాదు ప్రపంచాన్నే గమనించలేనంత దుఃఖంలో ఉన్నాడు.

"ఆ మాటలతో ఆగేనా? పచ్చిబోగం—"

"నోర్ముయ్! ఆమె ఎవరనుకున్నావ్?"

"తన శాపంవల్లా, ఎవడో పొందిన వరం వల్లా భూలోకానికి దిగిన దేవత!"

"నా భార్యరా, స్టుపిడ్."

కొంచెం ఆశ్చర్యంగా తలెత్తి చూశాడు భాస్కరం. "వార్తే! కాని ఆశ్చర్యపడను. నీలాటి వాణ్నెవర్నో చేసుకుని ఉంటుందని ఊహించేను. కాని నువ్వు నా ఊహల్లోని డాక్టరుకంటె మంచి వాడిలా కనబడుతున్నావు! మనస్తత్వాలని కనిపెట్టాలనే వెర్రి వున్నట్టుంది నీకు. విశాలాక్షి మనసు ఎరిగి నడుచుకో. సెక్సుని మించి మనస్తత్వాలపై ప్రభావంచూపే సాంఘిక శక్తి లేదు."

ఈసారి డాక్టరు తలవంచుకున్నాడు.

"అసూయ పడుతున్నావా, డాక్టర్, నేను విశాలాక్షిని ప్రేమించినందుకు?"

"లేదు. ఇంతవరకూ నాలోవున్న అసూయ తొలిగిపోయింది."

"అంటే?!" అయోమయంగా చూశాడు భాస్కరం.

"ఇంత గొప్ప హృదయంగల మీచే ప్రేమింపబడిన ఆ స్త్రీ ఎవరో అనుకుని ఆమెని నా విశాలతో పోల్చి రకరకాలుగా ఊహించుకుంటూ అసూయ పడేవాణ్ణి. ఇప్పుడు నా మనసు తేలికపడింది. ఆనందంలో తేల్చినా, విరహదుఃఖంలో ముంచినా విశాలకే చెల్లుననే నా నమ్మకం మళ్లీ ఈనాడు రుజువైంది" అన్నాడు డాక్టరు ఉత్సాహంగా.

"సెభాష్! ఇంచుమించు మీరూ నాలాటివారే, డాక్టర్! మా భార్యని నేను ప్రేమించినందుకు అసూయలేదూ? పైగా సంతోషం, గర్వమూనా? బాగుంది. బాగుంది. ఎదిగిన పాపలం మనం" అన్నాడు భాస్కరం అంతకంటె హుషారుగా లేచి డాక్టరును లేవదీస్తూ.

సంధ్య మబ్బుల చీరలను విప్పి చీకటి చెరువులో కుంకబోయింది. షిఫ్ట్ మారుతున్న సమయం. పక్షుల కూజితాలు ఆగిపోతూంటే కీచురాళ్ల రొద, కప్పల బెకబెక, గుడ్లగూబ అరుపూ మొదలవుతున్నాయి.

చెట్టాపట్టాలు పట్టుకుని, సెలవు దొరికి ఇంటికి వెళ్తున్న సైనికులంతా హుషారుగా నడుస్తున్నారు.

"అచ్చు పసిపిల్లడిలాగే కనబడుతున్నారు. వాడో మాంచి రబ్బరు బొమ్మ కొనుక్కుంటాడు. ఇహ దాన్ని తన కిష్టమైన వాళ్లందరికీ చూపిస్తాడు. అంతా దాన్ని మెచ్చుకోవాలి. అప్పుడే వాడికానందం. మెచ్చుకున్నందుకు వాడు ఈర్ష్య పడడం హాస్యాస్పదం. పడడు. మీరూ అంతే."

ఎవడో కుర్రాడు నక్కలా ఊళవేస్తున్నాడు.

"దగ్గర్లో ఎక్కడో ఉచ్చుపన్నేరు. నక్కలు తగులుకుంటాయని ఆ కూత అనుకరించడం." బోధపరిచేడు భాస్కరం.

"కాటిపక్కన వెళ్తున్నట్టున్నాం. మీకు దయ్యాల భయం లేదూ?"

వికాలున నవ్వాడు భాస్కరం. "పద్దెనిమిదో ఏడు దాటినప్పట్నుంచి దయ్యాల్లోనే తిరుగుతున్నాను. ఇంటిదగ్గర దేవతలున్నవాళ్ల భయపడాలి ఇంకా."

ఎంతో ఆప్యాయంగా భాస్కరం చెయ్యి నొక్కి స్కూటరు ఎక్కాడు డాక్టరు. ప్రమాదాన్నయినా శంకించక శరవేగంతో దూసుకుపోసాగాడు.

• • •

దభీమని నేలకూలిపోయి, పాలరాతి పలకలు కరిగేలా ఏడవసాగింది విశాలాక్షి.

స్టాండుదగ్గర భార్యవైపు చూడకుండా


ఏలూరు పెద్ద మేగ్నెట్ కరెంటు నూతుల పొలం - ఏకప్లాటు యు॥ 100 అమ్మకం చౌక. పొగాకు, అరటి, చెఱుకు, నిమ్మ, పసుపు, కొబ్బరి, తమలపాకులు, ద్రాక్ష, బత్తాయి, తోటలు విరివిగా ఫలించును. ప్రక్క చెరువు నాగార్జునసాగర్, గుండేరు, తమ్మిలేరు కాలువలు (Sanctioned) ఇందుగుండా ప్రవహించును. అయ్యగారి వెంకట్రావయ్య రిటైర్డు పోస్టుమాస్టరు. ELURU (A.P.)

**నెర్వొటాల్**

నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది

8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75

**ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2.**

**ఎలెక్ట్రిక్ & రేడియో గైడ్**

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియోమరమ్మతు, రేడియో మెకానిజం, రేడియో ఎస్సెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్వయిజరీ, వైరింగ్, ట్రాన్సిస్టర్ రేడియో మెకానిజం పూర్తి కోర్సును ఇంటి వద్ద నేర్చుకొనండి. రు. 50/—లకే ట్రాన్సిస్టర్ రేడియో తయారు చెయ్యటం, ఎలెక్ట్రికల్ వర్కుషాపు ప్రారంభించటం కూడ నేర్చుకొనండి. (800 పటములు). వెల రు. 12/50. వి. పి. పి. ఛార్జీలు రు. 2/- అదనం.

**350 జపాన్ పరిశ్రమల గైడ్**

పెన్సిళ్ళు, హోసైరీ, చేనేత ఆటవస్తువులు, రేడియోలు మొదలైనవాటిని తయారుచేసే 350 పరిశ్రమలలో ఏదైనా, స్వల్పమైన పెట్టుబడితో స్థాపించండి. ప్రతి పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక, రహస్య వివరాలు, ప్రభుత్వం వద్దనుంచి అప్పు పొందుటకు మార్గాలు ఈ పుస్తకంలో ఉన్నవి. వెల: రు. 12-50 వి. పి. పి. ఛార్జీలు రు. 2-25 లు.

**SULEKHA BOOK DEPOT ALIGARH**




# అసమర్థుడి ఆశ

ఇంతసేపూ ఉత్సాహంలో ఏమేమో చెప్పుకుపోయిన రాజారావు ఈ హఠాత్పరిణామానికి నిర్ఘాంతపోయి, చప్పున భార్యను లేవనెత్తి, హంసను పొదివి పట్టుకున్న సిద్ధార్థుడి మొగంలో కరుణతో, మంచంమీద పడుకోబెట్టాడు.

ఆదుర్దాపట్టలేక పోతున్నా "ఏమిటేమిటి?" అని గాభరా పెట్టకుండా మౌనంగా విశాలాక్షి వీపు నిమురుతూ కూర్చున్నాడు రాజారావు.

"భూమికీ, స్వర్గానికీ నడుమ కట్టుకున్న ధనుస్సులాటిది మా దాంపత్యం. దాన్ని కూలుస్తావా? ఇంత కసాయివాడివా? ఇంకా నామీద కక్ష సాధిస్తావా?—" అని దుఃఖంలో కలవరిస్తున్నట్టు పలికింది విశాలాక్షి.

"నువ్వెవరి గురించి అంటున్నావో, విశాలా? భాస్కరం చాలా మంచివాడు—" అని ఏమో చెప్పబోయాడు.

"హుం! భాస్కరం! భయంకరం అని పెట్టుకోవలసింది!"

మరొకప్పుడయితే "పేరక పెట్టుకున్నాడు గాని వాళ్ళ నాన్నగారు. ఇహ అతని పేరు ఒదిలేసి..." ఇత్యాది ఒప్పజెప్పేవాడే రాజారావు. కాని, ఇప్పటి భార్య దుఃఖం చూస్తూంటే అతనికి మతి పోతువ్నది.

"లేదు, విశాలా. నువ్వెరిగిన భాస్కరానికీ, ఇతనికీ పోలికే ఉండదు. నిన్ను ఒక్కసారి నొప్పించినందుకు యావజ్జీవితమూ అతను తన హృదయాన్ని మంటల కిచ్చాడు. అతనికి నువ్వు నాభార్యవని తెలీదు, విశాలా. తెలిస్తే అసలు తన ప్రేమకథని చెప్పేవాడేకాదు."

లేచి కూర్చుని కళ్ళొత్తుకుని కొంచెం ఆశ్చర్యంగా చూసింది విశాలాక్షి భర్తవంక.

రాజారావుకు కాస్త మనసు కుదుటబడింది. ఆమె గుండ్రని పావురంలాంటి భుజంమీద చెయ్యివేసి ఆమె కళ్ళలోకి చూస్తూ, "అవును, విశాలా! ప్రేమలో నిరాశ ఎదురయేసరికి ఆత్మహత్యకి ప్రయత్నించాడు. అక్కడా విఫలుడై సైన్యంలో చేరేట్ట మృత్యువుని వెతుక్కుంటూ. కాంగో పంపుతామనే సరికి భయంవేసిందట. ఎలాగో సైన్యంలోనుంచి బయటికి వచ్చి ఈ అడవిలో పడ్డాడు" అన్నాడు.

"ఊఁ?" అంది విశాలాక్షి.

"ఆఁ! ఎంత ఆదరణమనుకున్నావ్! అధికార్ని తప్ప ఇంటి కెవరు వచ్చినా, కనీసం కోడిని కోయించందే ఊరుకోట్ట. ఊరినిండా అప్పులే మళ్ళీ. నన్నూ పులావు రుచి చూడమని పట్టుబట్టాడు. తినకూడదు, దేవీ ఉపాసన ఉందని చెప్పి తప్పించుకున్నాను" అని డాక్టరు కొంటెగా విశాలాక్షి బుగ్గ గిల్లాడు.

"చాల్లెండి. మరీ పసిపిల్లలయి పోతున్నారు" అంటూ మంచంమీదనుంచి లేచింది విశాలాక్షి.

"సరిగ్గా అతమా అదే అన్నాడు. నిన్నతను ప్రేమించినందుకు నాకు అసూయలేదంటే 'మీరూ నాలాటివారే. ఎదిగిన పాపలం'అన్నాడు."

చురుగ్గా భర్తవైపు తలతిప్పింది విశాలాక్షి. "అది మిమ్మల్ని మెచ్చుకోడం అనుకున్నారా? తన్ని తనే పొగిడేసుకుంటున్నాడు. మీ కాలి గోరుతోకూడా పోల్చుకోడానికి తగని మనిషి" అని ఉరిమింది.

"సౌందర్యం క్రూరమైనదంటాడు భాస్కరం. ఇదే కాబోలు దానర్థం. మా స్నేహాన్నయినా తలుచు, విశాలా. అతనిపట్ల అంత నిర్దయగా ఉండకు. బతిమాలుకుంటున్నాను" అంటూ రెండుచేతుల్లో మొహం దాచుకున్నాడు డాక్టరు.

నిర్విణ్ణురాలైంది విశాలాక్షి. నెమ్మదిగా భర్త దగ్గరచేరి అతని ముఖాన్ని తన కరకమలాల లోనికి తీసుకుంటూ శ్రావణమేఘాల్లాంటి కళ్లతో ఏమిచెప్పిందోగాని, అతను అట్నే లేచి "విశాలా!" అంటూ ఆమెను గాఢంగా ఆలింగనం చేసుకున్నాడు.

• • •

భాస్కరం గాయానికి నవనీతం పూద్దామని వచ్చింది విశాలాక్షి. గది గుమ్మంలో నిలిచి వెనక్కు తిరిగి వ్రాసుకుంటూన్న భాస్కరాన్ని చూడగానే ఆమె ముఖంలో ఎంత కరుణ!

"భాస్కరం!" దశాబ్దం తర్వాత తిరిగివచ్చిన కొడుకును పలకరించే ఏ అమ్మ కంఠంలోనూ ఇంతకంటె మాధుర్యం ఒలకదు.

"వచ్చేవా, విశాలా? కూర్చో" అని యథాలాపంగా కుర్చీ చూపించాడు.

"నేనిలా రావడంతో ఆశ్చర్యం కలగడంలేదా నీకు?"

"నువ్విలా ఎప్పుడో వస్తావనే నమ్మకమే లేకపోతే ఏనాడో చచ్చిపోయేవాణ్ని."

"చావంటే భీతిలేదా?"

"ప్రీతి ఉంది."

"మరి కాంగో వెళ్లడానికెందుకు భయపడ్డావు?"

తలవంచుకున్నాడు భాస్కరం.

కొంచెం భయపడింది విశాలాక్షి. తన కళ్లతో భర్తకు చేసిన వాగ్దానమేమిటి? ఇక్కడ జరుగుతున్నదేమిటి? నెమ్మదిగా కుర్చీలో కూర్చుంది. అతని కాగితాలు తీసి ఆసక్తిగా చూస్తూ "కథా? పూర్తయిందా?" అంది.

"నా రచన ఒక్కటే పూర్తికాదు. అన్నీ సమస్యలు!"

"సమర్థత ఉంటే, సమస్యలు అడ్డురావు. ఇంతకీ ఏలా వ్రాయదలిచావు?"

"సెక్సు సమస్యలతో, ఈ నియమాల సంకెళ్ల బతుకు బతకలేక సమాజ మూర్ఖతకి బలియై—"

"అబ్బబ్బ! అంతంత మాటలతో నిబాధని అందరికీ ఎందుకు పంచుతావ్ అధికధరలు, కల్తీమందులు, ముఠాగోలలు, ఇలాటివెన్నో ఉండగా?"

"నాసమస్య కేవలం సెక్సుకి సంబంధించినదే."

"అసలు నీ సమస్య అది కానేకాదు" అంది విశాలాక్షి దృఢంగా.

క్రుంగిపోయాడు భాస్కరం "ఇంత— ప్రేమ—"

"అవును. డబ్బులేక ఆనాడు నన్ను పెళ్లాడలేక పోయావ్. ఆ రోజు నువ్వుకూడా కిరాణా కొట్టువాడు బాకీ వసూలుకుంటాడని అనుకున్నావ్. ప్రేమ గురించి ఇంకా నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రేమ, త్యాగం, నీతి, సౌందర్యం వంటి విలువలు యుగయుగాల అనుభవంతో నేటి మానవుడు తన జీవితం లోపలికి తెచ్చుకున్న అంట్లు. వీటిని నువ్వు నాశనం చేసుకున్నావు. నీ అంతట నువ్వేమీ సృష్టించుకోలేక పోయావు—" అని ఇంకేమో చెప్పబోయి భాస్కరం ముఖంచూసి అప్పటికే తను చాలా దూరం వచ్చిందేమో అని హడలిపోయింది విశాలాక్షి.



'నీ నచ్చినోడొత్తడే తల్లీ!' చిత్రం—జి. లక్ష్మీనారాయణ (సంగారెడ్డి)

భాస్కరం నుదురు పట్టుకున్నాడు. "అవును, విశాలా! ఇవాళ తెలుస్తోంది నేనెవర్నో! రమణ మహర్షిననుకునేవు! వట్టి అసమర్థుణ్ని."

"అదికాదు, భాస్కరం—"

"చావాలనే కోరిక అసమర్థుడి ఆశ. నేను చావడానికి కూడా అసమర్థుణ్ని."

"భా—స్క—రం."

తలెత్తాడు భాస్కరం. "నాకు తెలుసు, విశాలా, నీ హృదయం [illegible]. నేనిలా మాట్లాడినప్పుడల్లా మా అమ్మకూడా అచ్చు నీలాగే ఏడుస్తుంది. ఛ. కళ్లు తుడుచుకో. పద [illegible]

[illegible] రిశాడు.

విశాలాక్షి అతన్ని అనుసరించింది

[illegible]

[illegible]

"[illegible] విశాలా? [illegible]" అని అడిగాడు విశాలాక్షిని [illegible]

నవ్వింది విశాలాక్షి.

[illegible]

* * *

క్రీస్తు నవజీవనాన్ని తలపింపచేస్తూ నవమి చంద్రుడు [illegible] చీకట్ల [illegible] లేచాడు

సన్నగా ఏడుస్తున్నది విశాలాక్షి.

రాజారావుకు ఆమె నెలా ఓదార్చాలో తెలీడం లేదు. "అతని డైరీ చివరి పంక్తులు చూశాను. 'అడివి చూపాను. అడిగి చూశాను. నా కానుకేమైనా స్వీకరిస్తుందేమోనని' అని ఉంది. ఏమిస్తానన్నాడు, విశాలా?"

"నెమలీ, లేడీ."

"పుచ్చుకోవలసింది. జంతువులను పెంచడం చాలా సులువు. తిర్యక్కులమీద దయా ప్రేమా కురిపించగలం. కాని తోటి మానవుడిమీద చూపిద్దామంటే వీల్లేని పరిస్థితులు అడ్డు" అని నిట్టూర్చాడు డాక్టరు రాజారావు.

భాస్కరాన్ని కలుసుకున్నప్పటి తన ప్రవర్తన తలుచుకు తలుచుకు ఏడుస్తున్నది విశాలాక్షి.

"ఇంకెంతని విచారిస్తావు, విశాలా? ఇవాళ బలవంతంగా [illegible] నహజంగా అయినా ఇది తప్పదు. మొత్తంమీద దగ్గర్లోనే. ఎక్సరే చూపుతోంది. ఊరుకో, మరి......" ★